Follow: @ANNTELUGU

ANN తెలుగు

# మహా పత్రిక

01-11-2024

శుక్రవారం, హైదరాబాద్ సంపుటి- 23 సంచిక- 295 పేజీలు-10 వెల-రూ.6

PUBLISHED FROM HYDERABAD | TIRUPATI REGISTERED NUMBER: APTEL/2003/9316 WWW.EPAPER.MAHAADAILY.COM

## మహేష్ మార్క్

### దూసుకుపోతున్న పిసిసి చీఫ్



- తెలంగాణ కాంగ్రెస్‌పై తనదైన ముద్ర
- విలక్షణ కార్యక్రమాలతో దేశంలోనే తొలి పిసిసి చీఫ్ గా గుర్తింపు

02

## దేశవ్యాప్తంగా మధ్యంతర ఎన్నికలు..?



- అమిత్ షా ప్రకటనతో స్పష్టం.. ఇప్పటికే కేంద్రకేబినెట్ ఆమోదం
- తమ హయాంలోనే నిర్వహించాలని భావిస్తున్న మోడీ, అమిత్ షా
- త్వరలో పార్లమెంట్

02

## ప్రైవేటీకరణ చేయండి

### విశాఖ ఉక్కుకు పూర్వవైభవం తీసుకువస్తాం



- స్టీల్ ప్లాంట్ పై అందరికీ ఆమోద యోగ్యమైన పరిష్కారం
- కేంద్రంతో చర్చ తర్వాత నిర్ణయం
- మంత్రి నారా లోకేష్ నేతృత్వంలో స్టీల్ ప్లాంట్ అంశంపై చర్చించిన కూటమి నేతలు

02


## సీతక్క బయోపిక్

### అగ్రనిర్మాణ సంస్థల చర్చలు



- ఆ జీవితంలో ఎన్నో మలుపులు
- విరాటపర్వం మూవీలో ప్రియమణి క్యారెక్టర్‌కు సీతక్కే స్ఫూర్తి
- సీతక్క కష్టాల నుండి అత్యున్నత స్థాయికి ఎదిగిన తీరు స్ఫూర్తిగా భావిస్తున్న సినీప్రముఖులు
- సీతక్కపై అభిమానం చాటుకున్న ఇండియన్ సూపర్ స్టార్ మహేష్ బాబు సతీమణి నమ్రత
- ప్రజలకు ఆపద ఉంటే.. అక్కడ సీతక్క ఉంటుందన్న భావన
- సీఎం రేవంత్‌కు తోబుట్టువుగా.. అన్నా చెల్లెల్ల బాండింగ్
- పాన్ ఇండియా మూవీ అవుతుందంటున్న సినీ పెద్దలు

02



## ఏటీఎం కార్డుపై రూ.10లక్షల ఉచిత బీమా

**మహా ప్రత్యేకం:** ప్రస్తుత సమాజంలో ప్రతి ఒక్కరూ ఏటీఎం కార్డు వాడుతున్నారు.. కాని డిజిటల్ కాలం రావడంతో ఏటీఎం వాడకం కాస్త తగ్గిపోయింది. ప్రధాన మంత్రి జన్ ధన్ యోజన, రూపే కార్డ్ కారణంగా ప్రతి ఒక్కరి రోజువారీ జీవితంలో ఏటీఎం ఒక ముఖ్యమైన భాగంగా మారింది. నగదుపై ఆధారపడటాన్ని తగ్గించడమే కాకుండా లావాదేవీలు కూడా సులువుగా మారాయి.

వివరాలు 2లో



## ఈ 5 వ్యాధులతోనే చనిపోతున్నారు

**మహా ప్రత్యేకం:** ప్రస్తుత సమాజంలో మనిషి జీవితం ఉరుకుల పరుగులతోనే కొనసాగుతోంది.. బిజిబిజీ జీవితంలో పడి చదువు, ఉద్యోగం, ఇతర బాధ్యతల్లో పడి ఆరోగ్యాన్ని విస్మరిస్తున్నారు. జంక్ ఫుడ్‌కు అలవాటు పడుతున్నారు. చాలామందికి వ్యాయామం చేయడానికి సమయం కూడా దొరకడం లేదు. ఇలాంటి అలవాట్ల వల్ల చాలా రకాల వ్యాధులు వస్తున్నాయి.

వివరాలు 2లో

### బంగారం ధరలు

| | |
|---|---|
| 24 క్యారెట్ | 79,633 |
| 22 క్యారెట్ | 73,013 |
| సిల్వర్ (కేజీ) | 1,05,000 |

### స్టాక్ మార్కెట్

| | |
|---|---|
| సెన్సెక్స్ ↗ | 79,402 |
| నిఫ్టీ ↗ | 24,180 |

### ఈరోజు చికెన్ ధరలు

| | చికెన్ | స్కిన్ లెస్ | బోన్ లెస్ |
|---|---|---|---|
| 1 కేజీ రిటైల్ ధర ₹ | 160 | 200 | 210 |
| హోల్ సేల్ ధర ₹ | 160 | 200 | 210 |

### ఈరోజు గుడ్డు ధరలు

| | 1 పీస్ ₹ | ట్రే |
|---|---|---|
| ఎన్ఈసీసీ గుడ్డు ధర | 5.15 | 154.5 |
| హోల్ సేల్ గుడ్డు ధర | 5.15 | 154.5 |
| రిటైల్ గుడ్డు ధర | 5.46 | 163.77 |

# బిజెపి సౌత్ గేమ్



## తెలంగాణోళ్లకే నేషనల్ ప్రెసిడెంట్ రేసులో ముగ్గురు

**హైదరాబాద్, మహా:** తెలుగోళ్ళకే బిజెపి అధ్యక్ష పదవి దక్కబోతున్నదా? కాంగ్రెస్ కూటమికి పట్టున్న సౌత్ లో ఆ పార్టీని ఢీకొట్టాలంటే బిజెపి ఆధిపత్యం సాధించాలంటే , ఎన్డీఏ 4.0 సాధించాలంటే ఇక్కడి నుండే దేశానికి సారధిని ఎంపిక చేయాలని డిసైడ్ అయిందా? అంటే నిజమేనంటున్నాయి బిజెపి కేంద్రపార్టీ వర్గాలు. బీజేపీ జాతీయ అధ్యక్ష పదవి ఈ సారి తెలంగాణ నేతకు దక్కే అవకాశాలు ఉన్నాయన్న చర్చ సాగుతోంది. కిషన్ రెడ్డి, లక్ష్మణ్, బండి సంజయ్ లలో ఒకరిని బీజేపీ జాతీయ అధ్యక్షుడిగా నియమిస్తే తెలంగాణతో పాటు దక్షిణాదిలో పార్టీ బలోపేతం అవుతుందని అగ్ర నాయకత్వం భావిస్తున్నట్లు చర్చ సాగుతోంది. వెంకయ్య నాయుడు తర్వాత మరో తెలుగు వ్యక్తి బీజేపీ జాతీయ అధ్యక్ష పదవిని చేపట్టబోతున్నారా? తెలంగాణ నుంచే బీజేపీ కొత్త సారథి రానున్నారా? ఇటీవల జరుగుతున్న పరిణామాలను పరిశీలిస్తే ఈ ప్రశ్నకు సమాధానం అవును అనే అనిపిస్తోంది. ఈ సారి దక్షిణాది నుంచే బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిని ఎంపిక చేయాలని మోదీ, అమిత్ షా భావిస్తున్నట్లు తెలుస్తోంది. తెలంగాణకు చెందిన వ్యక్తికే ఆ అవకాశం ఇవ్వాలని వారు నిర్ణయానికి వచ్చినట్లు వార్తలు వస్తున్నాయి. తెలంగాణలో బీజేపీ అధికారంలోకి వచ్చే అవకాశాలు ఉన్నా.. ఆశించిన స్థాయిలో ఫలితాలు రావడం లేదని బీజేపీ అగ్రనాయకత్వం భావిస్తోంది. ఈ క్రమంలో వచ్చే ఎన్నికల నాటికైనా తెలంగాణ గడ్డపై కాషాయ జెండా ఎగురవేయాలని భావిస్తోంది. ఈ క్రమంలో బీజేపీ జాతీయ సారథిని ఇక్కడి నుంచే నియమిస్తే కార్యకర్తల్లో కొత్త జోష్ వస్తుందని.. దీంతో పాటు దక్షిణాది వారికి ప్రాధాన్యం ఇచ్చినట్లు అవుతుందని బీజేపీ లెక్కలు వేసుకుంటోంది. దీంతో తెలంగాణ ముఖ్య నేతల పేర్లను పరిశీలిస్తున్నట్లు సమాచారం. ముఖ్యంగా కిషన్ రెడ్డి, కే లక్ష్మణ్, బండి సంజయ్ పేర్లు ప్రముఖంగా వినిపిస్తున్నాయి. రాష్ట్రపగ్గాలు ఈటల రాజేందర్, రఘునందన్, ధర్మపురి అరవింద్, రామచందర్ రావులలో ఒకరికి దక్కే అవకాశాలు ఉన్నాయి.

### కిషన్ రెడ్డి

కిషన్ రెడ్డి మూడు సార్లు ఎమ్మెల్యేగా, రెండు సార్లు ఎంపీగా పని చేశారు. జాతీయ యువ మోర్చా అధ్యక్షుడిగా, ఉమ్మడి రాష్ట్రంతో పాటు తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడిగా ఆయన పని చేశారు. ప్రస్తుతం కేంద్ర సాంస్కృతిక, పర్యాటక, ఈశాన్య రాష్ట్రాల అభివృద్ధి శాఖ మంత్రిగా ఉన్నారు. గత మోదీ ప్రభుత్వంలోనూ ఆయన మంత్రిగా పని చేశారు. పార్టీకి వీరవిధేయుడిగా పేరున్న కిషన్ రెడ్డి పేరును జాతీయ అధ్యక్ష పదవి కోసం పరిశీలిస్తున్నారన్న వార్తలు వినిపిస్తున్నాయి.

### లక్ష్మణ్..

ప్రస్తుతం లక్ష్మణ్ ఉత్తర ప్రదేశ్ నుంచి రాజ్యసభ సభ్యుడిగా ఉన్నారు. బీజేపీ ఓబీసీ విభాగం జాతీయ అధ్యక్షుడిగా కూడా పని చేస్తున్నారు. బీజేపీ సంస్థాగత ఎన్నికల రిటర్నింగ్ అధికారిగా కూడా ఆయన వ్యవహరిస్తున్నారు. తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడిగా సైతం పని చేసిన అనుభవం ఆయనకు ఉంది. బీసీ, దక్షిణాది కోటాలో ఆయనకు బీజేపీ జాతీయ అధ్యక్ష పదవి దక్కే అవకాశం ఉందన్న చర్చ సాగుతోంది.

### బండి సంజయ్

బలమైన హిందుత్వ వాదిగా పేరున్న బండి సంజయ్ పేరు సైతం బీజేపీ జాతీయ అధ్యక్ష పదవి కోసం వినిపిస్తోంది. తెలంగాణలో పార్టీ పగ్గాలు చేపట్టిన అతి కొద్ది రోజుల్లోనే ఆయన పార్టీని పరుగులు పెట్టించిన తీరు, కార్యకర్తల్లో జోష్ నింపిన తీరు జాతీయ నాయకత్వాన్ని ఆకట్టుకుంది. అనివార్య కారణాలతో ఆయనను పదవి నుంచి తప్పించాల్సి వచ్చినా.. పలుకుబడి మాత్రం తగ్గలేదని తెలుస్తోంది. ఈ నేపథ్యంలోనే సంజయ్‌కు కేంద్ర పదవి వచ్చింది. ఈ నేపథ్యంలో బండి సంజయ్ పేరును సైతం బీజేపీ జాతీయ అధ్యక్ష పదవి కోసం పరిశీలిస్తున్నట్లు తెలుస్తోంది.

# వీర తాగుడు

## ఈసారి దసరా మస్తు చేసింద్రు

**11 రోజుల్లో..1000 కోట్ల మద్యం అమ్మకాలు**

**స్టాక్ అంతా ఉఫ్.. అంచనాలకు మించి సేల్స్**

**పల్లె.. పట్నం అంతటా జోర్దార్**

**హైదరాబాద్, మహా :** దసరా నిరుడి లెక్క లేదు. వేరే లెవెల్ అంతే. 11 రోజుల్లో రికార్డు స్థాయిలో వేయికోట్ల మందు తాగి పడేశారు. తెలంగాణలో పెద్ద పండుగ దసరా. ఈసారి ఎలక్షన్లు లేవు.. రాజకీయాలు లేవు. అయినా ఈ లెవెల్ లో మందు అమ్మకాలు జరగడం అధికారులనే ఆశ్చర్యపరుస్తోంది. మనోళ్ళు పండుగ మస్తు చేసింద్రు అని అమ్మకాల లెక్కలు చూసి ప్రభుత్వవర్గాలు సంతోషపడుతున్నాయి. దసరా పండుగ సందర్భంగా రాష్ట్రంలో మద్యం అమ్మకాలు జోరుగా పెరిగాయి. రాష్ట్రంలో 2,620 వైన్ షాపులతోపాటు వెయ్యికిపైగా బార్లు, క్లబ్‌లు, పబ్‌లు ఉన్నాయి. దసరాకు మందు భారీగా అమ్ముడుపోతుందని ముందే ఊహించిన వ్యాపారులు పెద్ద మొత్తంలో స్టాక్ నిల్వ చేసుకున్నారు. అంతేకాదు 11 రోజుల్లో వెయ్యి కోట్లకు పైగా అమ్మకాలు సాగాయి. అంచనా వేసినట్టే వైన్ షాపుల నిర్వాహకులు నిల్వ చేసుకున్న స్టాక్ అంతా ఒక్క ఉదుటున సేల్

మిగతా 2లో



# దమ్ముంటే కూల్చు..

## రేవంత్‌కు కిషన్ రెడ్డి సంచలన సవాల్!



**హైదరాబాద్, మహా :** మూసీ పక్కన ఉన్న దేవాలయాలను కూల్చే దమ్ము ఉందా అని సీఎం రేవంత్ రెడ్డికి కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి సవాల్ విసిరారు. మూసీ పరివాహ ప్రాంతాల్లో బాధితులతో నివాసం ఉండడానికి తాము సిద్ధమన్నారు. చంచల్ గూడ, చర్లపల్లి జైలుకు వెళ్ళడానికి కూడా రెడీ అన్నారు. మూసీ ప్రక్షాళనకు, సుందరీకరణకు తాము వ్యతిరేకం కాదన్నారు. పేద ప్రజల గూడు లేకుండా చేయవద్దని తాను ప్రభుత్వాన్ని కోరుతున్నానన్నారు. మూసీకి రెండు వైపులా రిటైనింగ్ వాల్ కట్టాలని ప్రభుత్వాన్ని కోరారు.

మిగతా 2లో

# తెలంగాణలో మరో ఎయిర్‌పోర్ట్

## త్వరలో పనులు షురూ!.. ఫలిస్తున్న ప్రయత్నాలు

**హైదరాబాద్, మహా** తెలంగాణలో మరో విమానాశ్రయం ఏర్పాటు రంగం సిద్ధమైంది. వరంగల్ జిల్లాలోని మామునూరులో 1930లో నిజాం హయాంలో ఏర్పాటు చేసిన ఎయిర్ పోర్ట్ 1980లో కొన్ని కారణాల వల్ల మూతపడి ఉంది. కాగా ఆ నాటి నుంచి నేటి వరకు ఎయిర్ పోర్ట్ వినియోగంలో లేదు. తాజాగా మామునూరు విమానాశ్రయానికి విమాన రాకపోకలు జరగనున్నట్లు అధికారిక వర్గాల నుంచి సమాచారం అందుతోంది.

మిగతా 2లో



## రాష్ట్రానికి చేరుకున్న మంత్రుల బృందం



**(మహా, హైదరాబాద్):** మూసీ పునరుజ్జీవనం ప్రాజెక్టు కోసం దక్షిణ కొరియాలోని నదుల అభివృద్ధిని అధ్యయనం చేసేందుకు ఆ దేశంలో పర్యటించిన మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పొన్నం ప్రభాకర్ రెడ్డిల బృందం హైదరాబాద్ కు చేరుకుంది. ఢిల్లీ నుంచి శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయంకు చేరుకున్న పొంగులేటి, పొన్నం, ప్రభుత్వ సలహాదారుడు నరేందర్ రెడ్డి, మేయర్ విజయలక్ష్మి, ఎమ్మెల్యేలు ప్రకాష్ గౌడ్, కాలే యదయ్యల బృందానికి గ్రంథాలయ సంస్థ చైర్మన్ మధుసూదన్ రెడ్డి, మాజీ కార్పొరేషన్ చైర్మన్ రవిలతో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు.

వివరాలు 2లో

## రతన్ టాటా వీలునామా..

### పెంపుడు శునకం 'టిటో'కు వాటా!



**మహా, జాతీయం:** రతన్ టాటా మూగజీవాలపై ఎంత ప్రేమ చూపించేవారో ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. తన చివరి శ్వాస వరకూ తన పెంపుడు జంతువుల సంరక్షణకు శ్రద్ధ చూపిన రతన్ టాటా తన మరణం తర్వాత కూడా వాటి సంరక్షణకు లోటు రాకుండా ఏర్పాట్లు చేశారు. టైమ్స్ ఆఫ్ ఇండియా నివేదిక ప్రకారం.. రతన్ టాటా రాసిన రూ.10,000 కోట్ల వీలునామాలో తన పెంపుడు జర్మన్ షెపర్డ్ శునకం 'టిటో'ను చేర్చారు. ఈ శునకానికి "అపరిమిత" సంరక్షణ కోసం ప్రత్యేక నిబంధనలను రూపొందించినట్లు సమాచారం.

వివరాలు 2లో



## 15 రోజుల్లో 4500 ఫోన్ల ట్యాపింగ్!

**హైదరాబాద్, మహా :** అక్రమ ఫోన్ ట్యాపింగ్ కేసులో కొత్త విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. స్పెషల్ ఇంటిలిజెన్స్ బ్రాంచ్ కేంద్రంగా కేవలం 15 రోజుల వ్యవధిలోనే ఏకంగా 4,500కు పైగా ఫోన్లను ట్యాప్ చేసినట్లు తాజాగా వెల్లడైంది. ఈ కేసులో నాలుగో నిందితుడు మేకల తిరుపతన్న బెయిల్ పిటిషన్ పై వాదనల సందర్భంగా పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఇదే విషయాన్ని హైకోర్టుకు తెలిపారు.

వివరాలు 2లో